క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్‌హెచ్‌వో

కామారెడ్డి అర్బన్‌: శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పట్టణ ఎస్‌హెచ్‌వో చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్‌బీఐ మేనేజర్‌ నరేశ్‌, వీటీ లాల్‌, ప్రతినిధులు శ్రీనివాస్‌, వెంకటేశ్‌, సరస్వతి, లింబాద్రి, కేవీ అశోక్‌, దిగంబర్‌, భాస్కరశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నీటి సరఫరా



తాగునీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

గాంధారి: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగు నీటి సమస్య ఉన్న వార్డులు, గ్రామాల్లో హరాళే చారిటబుల్‌ ట్రస్ట్‌ ద్వారా ఉచితంగా తాగు నీరు సరఫరా చేస్తున్నట్లు ట్రస్ట్‌ చైర్మన్‌, జడ్పీటీసీ మాజీ సభ్యుడు హరాళే తానాజీరావు తెలిపారు.మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే తమకు సమాచారం అందించాలని ఎలాంటి రుసుము లేకుండాట్యాంకర్‌ ద్వారా నీటిని అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఆలయ కమిటీ సభ్యులు

బీబీపేట: మండల కేంద్రంలో ఏప్రిల్‌ 6న నిర్వహించే సీతారాముల కల్యాణాన్ని ఘనంగా చేపట్టనున్నట్లు హనుమాన్‌ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలపై హనుమాన్‌ ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం సమావేశమై చర్చించారు. ఉత్సవాన్ని భక్తులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్యసమాజ్‌ స్థాపన దినోత్సవం



కామారెడ్డి అర్బన్‌: నగరంలోని ఆర్యసమాజ్‌లో ఆదివారం సమాజ్‌ స్థాపన దినోత్సవం, ఉగాది సందర్భంగా యజ్ఞం, ఓం పతాకం ఆవిష్కరణ, భజనలు చేపట్టారు. కార్యక్రమంలో ఆర్య సమాజ్‌ ఆచార్య సత్యమిత్ర, అధ్యక్షుడు కంకణాల కిషన్‌, ప్రతినిధులు పి శ్రీనివాస్‌, కళావతి, కవిత, అర్వపల్లి రమేశ్‌, వేదశ్రీత్‌, సాకేత్రామ్‌, పూజ, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

సదాశివనగర్‌: మండల కేంద్రంలో శ్రీ వాణి విద్యాలయం పాఠశాల 41వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్‌ సువర్ణరాణి గంగారెడ్డి, ప్రిన్సిపాల్‌ హన్మంత్‌ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమాన్‌ జయంతి పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిరూరల్‌: ఎల్లారెడ్డి పట్టణంలో హనుమాన్‌ జయంతి వాల్‌ పోస్టర్లను బజరంగ్‌దళ్‌, వీహెచ్‌పీ నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ఏప్రిల్‌ 12న నిర్వహించే హనుమాన్‌ జయంతిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.కార్యక్రమంలో హరిబాబు, నవీన్‌, తులసి, వినోద్‌ తదితరులు పాల్గొన్నారు.

శబరిమాత ఆశ్రమానికి విరాళం



విరాళం అందజేస్తున్న తాడ్వాయి వాసులు

తాడ్వాయి: మండలంలోని శబరిమాత ఆశ్రమానికి ఆదివారం తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన భక్తులు రూ. 38వేల నగదును విరాళంగా అందజేశారు, ఆశ్రమంలో ఏప్రిల్‌ 5, 6వ తేదీల్లో నిర్వహించే శ్రీరామ నవమి వేడుకల కోసం ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు ఉన్నారు.



దేవునిపల్లిలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు



సదాశివనగర్‌లో..



గాంధారిలో..



నిజాంసాగర్‌ మండలం కేంరాజ్‌ కల్లాలిలో..



గోపాల్‌పేటలోని హనుమాన్‌ ఆలయంలో



తాడ్వాయి మండలం కృష్ణాజీవాడిలో..



నిజాంసాగర్‌ మండలం బస్వాపూర్‌లో..



పాత బాన్సువాడ ఈశ్వరుడి ఆలయంలో..



బాన్సువాడ మండలం కొల్లూర్‌లో..



నస్రుల్లాబాద్‌: నెమ్లి సాయి ఆలయంలో..

జోరుగా ఉగాది సంబురాలు

- ఆలయాల చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన చేసిన రైతులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు..
- కోలాటం ఆడిన భక్తులు
- పంచాంగ చెప్పిన పురోహితులు

సాక్షి నెట్‌వర్క్‌: జిల్లాలో ఉగాది సంబురాలు జోరుగా జరిగాయి. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు పంచాంగ పఠనం చేశారు. భక్తులు శ్రద్ధగా ఉన్నారు. ఉగాది పచ్చడిని సేవించారు. ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ప్రదర్శన చేపట్టారు. పలుచోట్ల బోనాలను ఊరేగించారు. జడకొప్పులాట, కోలాటాలు ఆడారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు.



మద్నూర్‌లోని విఠలేశ్వర ఆలయంలో..



దోమకొండ మార్కండేయ మందిరంలో పంచాంగ పఠనం చేస్తున్న పురోహితుడు, పాల్గొన్న ప్రజలు



బిచ్కుందలో..



లింగంపేట మండలం బాణాపూర్‌లో..



మాచారెడ్డి మండలం గజ్యానాయక్‌ తండాలో..



రాజంపేట మండల కేంద్రంలో



కామారెడ్డి: సరస్వతి ఆలయంలో..



కామారెడ్డి: దేవునిపల్లిలో..



భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయంలో..



పట్టణ పీఎస్‌లో ఉగాది పచ్చడి సేవిస్తున్న పోలీసులు



దోమకొండలో ఉగాది పచ్చడితో గ్రామ పెద్దలు



ఎల్లారెడ్డి పోచమ్మ ఆలయంలో..



రామారెడ్డిలో యజ్ఞం చేస్తున్న గ్రామస్తులు



నస్రుల్లాబాద్‌: కామిశెట్టిపల్లిలో పూజలు చేస్తున్న గ్రామస్తులు



రాజంపేట మండలం బస్వన్నపల్లిలో



బీబీపేటలో బోనాలను ఊరేగిస్తున్న భక్తులు

భిక్కనూరు: రామేశ్వర్‌పల్లిలో జడకొప్పులాట ఆడుతున్న రైతులు

కామారెడ్డి: అడ్లూర్‌లో జడకొప్పులాట ఆడుతున్న గ్రామస్తులు

భిక్కనూరు: రామేశ్వర్‌పల్లిలో కోలాటం నిర్వహిస్తున్న రైతులు

ఎడ్లబండ్ల ఊరేగింపు..



బీబీపేటలో ఎడ్లబండ్లను ఊరేగిస్తున్న భక్తులు

బీబీపేటలో చిన్నారులు..

రామారెడ్డి మండలం రెడ్డిపేటలో..

నిజాంసాగర్‌: కొమలంచలో..

లింగంపేట మండల కేంద్రంలో..

రాజంపేటలో..

కామారెడ్డి: లింగాపూర్‌లో..

కామారెడ్డి: చిన్నమల్లారెడ్డిలో..

భిక్కనూరులో..

దోమకొండలో..

దోమకొండలో చిన్నారులు..

మాచారెడ్డి మండలం చుక్కాపూర్‌లో..

సంక్షిప్తం

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



గ్రామస్తులతో సీఐ రాజేశ్‌

పిట్లం: సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని సీఐ రాజేశ్‌ పేర్కొన్నారు. పిట్లం మండలంలోని బొల్లక్‌పల్లిలో గ్రామస్తుల సహకారంతో గ్రామంలోని ప్రధాన ప్రాంతాల్లో పది సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామస్తులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్‌ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న నాయకులు

బిచ్కుంద: మండలంలోని చిన్న దేవాడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్‌ పార్టీ నాయకులు ఆదివారం ప్రారంభించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ నిధులు పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్‌రెడ్డి, తానాజీ, రాజారెడ్డి, ఖాజా, రహీం, లక్ష్మగౌండ, బసప్ప పాల్గొన్నారు.

ముదిరాజ్‌ సంఘం జెండావిష్కరణ

పిట్లం: మండలంలోని కంబాపూర్‌లో ఆదివారం ముదిరాజ్‌ సంఘం జెండావిష్కరణ కార్యక్రమాన్ని సభ్యులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు బోయిని కేశయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాస్లాబాద్‌లో హరినామ సప్తాహం



పెద్దకొడప్‌గల్‌: మండలంలోని కాస్లాబాద్‌లో ఉన్న హనుమన్‌ ఆలయంలో అఖండ హరినామ సప్తాహం విఠల్‌ మహరాజ్‌ ఆధ్వర్యంలో ఆదివారం కొనసాగింది. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

లింగంపేట: మండల సమీపంలోని మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధికి గోస్కె దుర్గయ్య ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం రూ. రూ. 16,116 విరాళం అందించినట్లు కమిటీ గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు శంకర్‌గౌడ్‌ తెలిపారు. కార్యక్రమంలో క్రాంతికుమార్‌, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఉత్సవాలు

కామారెడ్డి అర్బన్‌: పట్టణంలోని శ్రీకాళికాదేవి ఆలయంలో అమ్మవారి వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనట్లు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై బ్రహ్మాంచారి, డి నరేశ్‌ ఆచార్యులు ఆదివా రం తెలిపారు. ఈ ఉత్సవాలు ఏప్రిల్‌ 6 వరకు కొనసాగుతాయని అన్నారు. భక్తులు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

శివాజీ విగ్రహం ఆవిష్కరణ

నిజాంసాగర్‌: మండలంలోని ఒడ్డేపల్లిలో ఛత్రపతి శివాజీ మహరాజ్‌ విగ్రహాన్ని గ్రామస్తులు, నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్‌, పిట్లం వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ చీకోటి మనోజ్‌కుమార్‌ పటేల్‌, వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, నాయకులు ప్రజాపండరి, బొజ్జ అంజయ్య, గోరేబాయ్‌, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణలో నాయకులు

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కుల పంపిణీ



తాడ్వాయి: మండలంలోని సంగోజివాడి, చిట్యాల గ్రామాల్లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులను కాంగ్రెస్‌ పార్టీ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు గైనిశివాజీ, అఖిల్‌రావు, సుధాకర్‌రావు, మేకల రాజు, రాజేందర్‌, శ్రీకాంత్‌, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు..



పెద్దకొడప్‌గల్‌: మండలంలోని బేగంపూర్‌లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌ చెక్కులను కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు కల్యాణలక్ష్మి పథకం వరంలా మారిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు హైమద్‌, శంకర్‌, అంబయ్య, నాగు, గ్రామస్తులు పాల్గొన్నారు.